నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

## క్యాబినెట్ నిర్ణయాలు

ఇటీవల కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలు.. మిషన్ మౌసమ్‌కు రూ. 2000 కోట్లు కేటాయించింది. దేశంలో మరింత శాస్త్రీయంగా వాతావరణాన్ని అధ్యయనం చేయడానికి ఉద్దేశించింది ఇది. భూగర్భ మంత్రిత్వ శాఖ దీన్ని అమలు చేయనుంది. అలాగే 70 సంవత్సరాలు దాటిన అందరికి ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య బీమా యోజన కల్పిస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. రూ. 5 లక్షల వరకు ఆరోగ్య బీమా లభించనుంది. పీఎం ఈ-డీఆర్ఐవీఈ (పీఎం ఈ డ్రైవ్) అనే పథకాన్ని కూడా క్యాబినెట్ ఆమోదించనుంది. దీని పూర్తి రూపం- పీఎం ఎలక్ట్రిక్ డ్రైవ్ రెవల్యూషన్ ఇన్ ఇన్నోవేటివ్ వెహికిల్ ఎన్‌హాన్స్‌మెంట్. దీనికి రూ 10,900 కోట్లు కేటాయించారు. రూ. 70,125 కోట్లతో ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజనను అమలు చేయనున్నారు.

# తమిళనాడులో సాంబ - అసోంలో సాలి

గ్రూప్స్ ప్రత్యేకం
జాగ్రఫీ

**భారతదేశంలో పంట కాలాలు, ఉత్పత్తి** (Croping Seasons in India)

- దేశంలో మొదటిసారి వ్యవసాయానికి సంబంధించిన సమగ్ర దత్తాంశాలను రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సహకారంతో 1970-71లో, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సేకరిస్తున్నారు. 2015-16 నుంచి సేకరించిన దత్తాంశాలను 2020, జనవరిలో విడుదల చేశారు. ఇది పదో వ్యవసాయ గణన. తదుపరి దత్తాంశాలు 2025లో విడుదల చేస్తారు.
- భూ కమతాల సంఖ్య అత్యధికంగా గల రాష్ట్రాలు వరుసగా 1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్ 3) మహారాష్ట్ర
- 2010-11లో మొత్తం కమతాల విస్తీర్ణం 15,95,92,000 హెక్టార్లు కాగా, 2015-16లో మొత్తం కమతాల విస్తీర్ణం 15,78,17,000కు తగ్గింది.
- మొత్తం నిర్వహిస్తున్న కమతాల విస్తీర్ణం అత్యధికంగా ఉపాంత రైతుల ఆధీనంలో 24 శాతం, చిన్న రైతుల ఆధీనంలో 23.80 శాతం ఉంది. నిర్వహిస్తున్న కమతాల విస్తీర్ణం అత్యధికంగా గల రాష్ట్రాలు వరుసగా.. 1) రాజస్థాన్ 2) మహారాష్ట్ర 3) ఉత్తరప్రదేశ్ 4) మధ్యప్రదేశ్.
- ఐసీఏఆర్-న్యూఢిల్లీ (భారత వ్యవసాయ పరిశోధన మండలి) ప్రకారం దేశంలో పండే పంటలను మూడు పంట కాలాలుగా విభజించారు.



- దేశంలో పండే ముఖ్యమైన ఉద్యానవన పంటలు- పండ్లు, పూలు, నర్సరీ చెట్లు, ఔషధగుణ మొక్కలు

**ప్రధాన పంటలు**

1) **వరి:** వరిని ఉష్ణమండల పంటగా పండిస్తారు. ప్రధానంగా ఖరీఫ్ కాల పంటగా సాగు చేస్తారు.

| పంట కాలాలు | ఉత్తరాది రాష్ట్రాలు | దక్షిణాది రాష్ట్రాలు |
|---|---|---|
| 1) ఖరీఫ్ (జూన్ నుంచి సెప్టెంబర్) | వరి, పత్తి, సజ్జ, జొన్నలు, మొక్కజొన్న, కంది | వరి, మొక్కజొన్న, జొన్న, వేరుశనగ, రాగులు |
| ▸ దీన్ని వర్షాకాలం పంట అని, వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. | | |
| ▸ ఆంధ్రప్రదేశ్‌లో సాల్వ, తెలంగాణలో ఖరీఫ్, తమిళనాడులో సాంబ (తలడి), కేరళలో ముండకన్, అసోంలో సాలి, పశ్చిమబెంగాల్‌లో అమన్, ఒడిశాలో సర్రద్, ఉత్తరప్రదేశ్, బీహార్‌లో అగహని అని పిలుస్తారు. | | |
| 2) రబీ (అక్టోబర్ నుంచి మార్చి) | గోధుమ, శనగ, ఆవాలు, బార్లీ | వరి, మొక్కజొన్న, శనగ, మినుములు, నువ్వులు |
| ▸ దీన్ని శీతాకాల పంట అని వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. | | |
| ▸ తెలంగాణలో యాసంగి, ఆంధ్రప్రదేశ్‌లో దాల్వ, తమిళనాడులో నవరాయ్, కేరళలో పుంజ, బీహార్‌లో గర్మ, ఒడిశాలో దాలువ, అసోం, పశ్చిమ బెంగాల్‌లలో బోరా అని పేర్కొంటారు. | | |
| 3) జైద్ (ఏప్రిల్ నుంచి జూన్) | కూరగాయలు, పశుగ్రాసం, దోసకాయ, ఆకుకూరలు | వరి, పుచ్చకాయలు, కూరగాయలు, పశుగ్రాసం, ఆకుకూరలు, దోసకాయ |
| ▸ దీన్ని స్వల్పకాల వేసవి పంట అని, వివిధ రాష్ట్రాల్లో వివిధ పేర్లతో పిలుస్తారు. | | |
| ▸ దేశంలో పంటలను నాలుగు రకాలుగా విభజించారు. అవి.. 1) ఆహార పంటలు 2) నగదు లేదా వాణిజ్య పంటలు 3) తోట పంటలు 4) ఉద్యానవన పంటలు | | |

**ఆహార పంటలు**

- మొత్తం పంటల సాగు విస్తీర్ణంలో ఆహార పంటలు 3/4వ వంతుగా ఉంది. మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఆహార పంటల విలువ దాదాపు 50 శాతం ఉంటుంది. మొత్తం ఆహార పంటలను కాయధాన్యాలు, పప్పు ధాన్యాలుగా విభజించవచ్చు.

**కాయధాన్యాలు:** వరి, గోధుమ, మొక్కజొన్న, జొన్నలు, రాగి, సజ్జలు, బార్లీ

**పప్పు ధాన్యాలు:** కందులు, పెసర్లు, మినుములు, ఉలవలు, శనగలు

**నగదు పంటలు**

- దేశంలో లాభం కోసం మాత్రమే పండించే పంటలను వాణిజ్య లేదా నగదు పంటలు అంటారు. ఇవి మొత్తం పంటల సాగు విస్తీర్ణంలో 15 శాతం ఆక్రమించాయి. మొత్తం వ్యవసాయ ఉత్పత్తుల్లో 40 శాతం వాటాను కలిగి ఉన్నాయి.

**వాణిజ్య పంటలు:** పొగాకు, పత్తి, జనుము, చెరకు, నూనె గింజలు మొదలైనవి.

**తోట పంటలు**

- దేశంలో పండే ముఖ్యమైన తోట పంటలు- కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, కొబ్బరి, రబ్బర్, జీడిమామిడి
- సుగంధ ద్రవ్యాలు- మిర్చి, పసుపు, అల్లం, మిరియాలు, లవంగాలు

**ఉద్యానవన పంటలు**

- దీనికి అవసరమైన శీతోష్ణ స్థితి- అధిక ఉష్ణోగ్రత $22^{0}$-$32^{0}$C
- అధిక వర్షపాతం- 100-150 సెం.మీ.
- తేమ 50 శాతం కంటే ఎక్కువ
- ఒండ్రు నేలలు అనుకూలం
- వరిసాగును 'హో కల్చర్' అంటారు.
- వరిపంట సమయ కాలం 4 నెలలు. దీన్ని ఫలన కాలం అంటారు. 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం వరి దిగుబడి ఒక హెక్టారుకు 2873 కేజీలు వస్తుంది.
- ప్రపంచంలో వరి ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, మొదటి స్థానంలో చైనా, మూడో స్థానంలో ఇండోనేషియా ఉన్నాయి.

**దేశంలో వరి ఉత్పత్తిలో మొదటి స్థానాల్లో (2023-24 ప్రకారం) ఉన్న రాష్ట్రాలు**

1) తెలంగాణ- 16.63 మిలియన్ టన్నులు, ఉత్పత్తి వాటా 12.17 శాతం
2) ఉత్తరప్రదేశ్- ఉత్పత్తి 15.72 మి.ట., ఉత్పత్తి వాటా 11.50 శాతం
3) పశ్చిమ బెంగాల్- ఉత్పత్తి 15.12 మి.ట., ఉత్పత్తి వాటా 11.06 శాతం

- దేశంలో అత్యధికంగా వరిని ఉత్పత్తి చేసే ప్రాంతం- గోదావరి, కృష్ణా, మహానది డెల్టా ప్రాంతం
- ఇటీవల కాలంలో తక్కువ నీటితో, తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడి సాధించడానికి వరిసాగులో శ్రీవరి సాగు పద్ధతిని ప్రవేశ పెట్టారు. శ్రీ (సిస్టం ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్) వరి సాగు పద్ధతిని 1980లో మడగాస్కర్ దేశంలో రూపొందించారు.
- అంతర్జాతీయ వరి పరిశోధన కేంద్రం ఫిలిప్పీన్స్‌లోని మనీలాలో ఉంది. జాతీయ వరి పరిశోధన కేంద్రం ఒడిశాలోని కటక్‌లో ఉంది. ఇక్కడ 'లూనిశ్రీ' అనే హైబ్రిడ్ వరి వంగడాన్ని అభివృద్ధి చేశారు.

2) **గోధుమ:** గోధుమ రబీ కాల పంట. దీన్ని సమశీతోష్ణ పంటగా పండిస్తారు.

- శీతోష్ణస్థితి- ఉష్ణోగ్రత- $15^{0}$-$21^{0}$ C, వర్షపాతం 50-75 సెం.మీ., ఎక్కువ తేమ, ఒండ్రు నేలలు అనుకూలం
- హరిత విప్లవం ద్వారా అధిక దిగుబడి పొందిన పంట గోధుమ. కల్యాణ్, సోనా, సోనాలిక, మేఘంత్ అనే అధిక దిగుబడి వంగడం అభివృద్ధి చేశారు.

**ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం ఉత్పత్తి రాష్ట్రాలు**

1) ఉత్తరప్రదేశ్- 35.43 మి.టన్నుల ఉత్పత్తి. వాటా 31.38 శాతం
2) మధ్యప్రదేశ్- 21.28 మి.ట., వాటా 18.84 శాతం
3) పంజాబ్- 17.78 మి.ట. ఉత్పత్తి, వాటా 15.75 శాతం

- పై మూడు రాష్ట్రాలను గోధుమ ధాన్యాగారాలు అని పిలుస్తారు. ప్రపంచ గోధుమ ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో ఉండగా, మొదటి స్థానంలో చైనా, మూడో స్థానంలో యూఎస్ఏ ఉన్నాయి.
- గోధుమ భారత్ రెండో ప్రధాన ఆహార పంట. వరి తర్వాత జాతీయ గోధుమ పరిశోధన కేంద్రాన్ని హర్యానాలోని కర్నాల్‌లో ఏర్పాటు చేశారు.
- గోధుమకు శీతాకాలంలో వాయవ్య ప్రాంతంలో కురిసే 'పశ్చిమ విక్షోభాలు' లాభదాయం. పంట పక్వానికి వస్తున్న సమయంలో స్వల్ప వర్షపాతం అవశ్యకం.

3) **మొక్కజొన్న:** రెడ్ ఇండియన్లు సాగు చేసిన మొక్కజొన్న పంటను పోర్చుగీస్‌వారు దేశంలో 17వ శతాబ్దంలో ప్రవేశ పెట్టారు. పశువుల దాణాగా, పారిశ్రామిక పంటగా, ఆహార పంటగా కూడా పండిస్తున్నారు.

- ప్రధానంగా ఖరీఫ్ పంట. కొన్ని రాష్ట్రాల్లో (బీహార్) రబీ పంటగా కూడా పండిస్తున్నారు. ఇది ఉష్ణమండల పంట.
- శీతోష్ణస్థితి- $21^{0}$C నుంచి $27^{0}$C ఉష్ణోగ్రత.
- వర్షపాతం- 75 సెం.మీ.
- పురాతన ఒండ్రు మృత్తికలు అనుకూలం
- రసాయనిక ఎరువులు, నీటి పారుదల ద్వారా, హైబ్రిడ్ విత్తనాల ద్వారా దిగుబడులు పెంచవచ్చు.

**2023-24 సర్వే ప్రకారం భారత ఉత్పత్తిలో మొదటి స్థానాల్లో ఉన్న రాష్ట్రాలు**

1) కర్ణాటక- 5.49 మి.ట. ఉత్పత్తి- వాటా శాతం 15.39
2) బీహార్- 4.61 మి.ట. ఉత్పత్తి- వాటా శాతం 12.93
3) మధ్యప్రదేశ్- 4.33 మి.ట. ఉత్పత్తి- వాటా శాతం 12.14

4) **మొత్తం పోషక లేదా ముతక ధాన్యాలు:** వీటిని చిరుధాన్యాలు అని కూడా పిలుస్తారు. అవి.. జొన్నలు, సజ్జలు, రాగులు వంటి.

- వీటిని వర్షాధారిత పంటగా పండిస్తారు. ఉష్ణమండల పంటగా కూడా పండిస్తారు.
- శీతోష్ణస్థితి- $25^{0}$-$30^{0}$C ఉష్ణోగ్రత
- వర్షపాతం- 25-75 సెం.మీ.
- ప్రధానంగా ఖరీఫ్ పంట.

**2023-24 ఆర్థిక సర్వే ప్రకారం మొదటి మూడు రాష్ట్రాలు**

1) రాజస్థాన్- 8.03 మి.ట. ఉత్పత్తి
- వాటా శాతం 14.66
2) కర్ణాటక- 7.61 మి.ట. ఉత్పత్తి
- వాటా శాతం 13.90
3) మధ్యప్రదేశ్- 5.49 మి.ట. ఉత్పత్తి
- వాటా శాతం 10.02

**జొన్నలు:** వరి, గోధుమ తర్వాత విస్తీర్ణంలో మూడో ప్రధాన ఆహార పంట. దీన్ని ప్రధాన చిరుధాన్యం (Major Millet) అని కూడా పిలుస్తారు. దీన్ని ఆహార పంటగా, పశుగ్రాస పంటగా పండిస్తారు.

- మధ్య రకం నల్లరేగడి నేలలు. శుష్క ప్రాంతాల్లో ముఖ్యమైన పంట.
- ఉత్పత్తిలో మొదటి రాష్ట్రాలు- 1) మహారాష్ట్ర 2) కర్ణాటక 3) తమిళనాడు

**సజ్జలు:** దీన్ని పశువుల దాణాగా, ఆహార పంటగా కూడా పండిస్తారు. దీన్ని ముత్యాల చిరుధాన్యం (Pearl Millet) అంటారు. ఇసుక నేలల్లో కూడా అధిక ఉత్పత్తిని ఇస్తుంది. దీన్ని పత్తి, జొన్న, రాగితో కలిపి మిశ్రమ పంటగా కూడా పండిస్తారు. పంట వ్యవధి తక్కువ కాబట్టి సంవత్సరంలో 3 పంటలను సులువుగా పండించవచ్చు.

- ఉత్పత్తిలో మొదటి రాష్ట్రాలు- 1) రాజస్థాన్ (మొత్తం పంటలో 44 శాతం) 2) ఉత్తరప్రదేశ్ 3) గుజరాత్

**రాగి:** దీన్ని ఉత్తర భారత్‌లో ఖరీఫ్ పంటగా, దక్షిణాది రాష్ట్రాల్లో రబీ పంటగా పండిస్తారు. దీనిలో కాల్షియం అధికంగా లభిస్తుంది. దీన్ని ఉష్ణమండల పంటగా పండిస్తారు. దీన్ని ఫింగర్ మిల్లెట్‌గా పిలుస్తారు. నీటిపారుదల గల ఎరుపు నేలలు అనుకూలం.

- ఉత్పత్తిలో మొదటి రాష్ట్రాలు- 1) కర్ణాటక 2) తమిళనాడు 3) మధ్యప్రదేశ్

5) **పప్పుధాన్యాలు:** కందులు, పెసలు, మినుములు, శనగలు, ఉలవలు ముఖ్యమైన పప్పుదినుసులు. వీటిలో అత్యధికంగా మాంసకృత్తులు లభిస్తాయి. 'లెగ్యుమినస్' కుటుంబానికి చెందిన ఈ మొక్కలతో మృత్తికలు సారవంతం అవుతాయి.

- అన్ని రకాల పప్పుధాన్యాల ఉత్పత్తి 2023-24 సర్వే ప్రకారం ప్రతి హెక్టార్‌కు 907 కేజీలు పండుతుంది. ప్రపంచ పప్పుధాన్యాల ఉత్పత్తిలో, వినియోగంలో దేశం ప్రథమ స్థానంలో ఉంది.
- 2016ను యూఎన్‌వో అంతర్జాతీయ పప్పుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. వర్షాధారిత పంటలుగా పండిస్తారు. జాతీయ పప్పుధాన్యాల పరిశోధన కేంద్రాన్ని ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఏర్పాటు చేశారు.
- 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం అన్నిరకాల పప్పుధాన్యాల ఉత్పత్తిలో మొదటి మూడు రాష్ట్రాలు- 1) మధ్యప్రదేశ్ (6.18 మి.ట, వాటా శాతం 25.23), 2) మహారాష్ట్ర (4 మి.ట, వాటా శాతం 16.33), 3) రాజస్థాన్ (3.63 మి.ట, వాటా శాతం 14.83)

**కందులు:** మొదటి స్థానాల్లోని రాష్ట్రాలు- 1) కర్ణాటక 2) మహారాష్ట్ర 3) ఉత్తరప్రదేశ్

**పెసర:** మొదటి మూడు స్థానాలు- 1) మహారాష్ట్ర 2) కర్ణాటక 3) మధ్యప్రదేశ్

**మినుములు:** 1) ఆంధ్రప్రదేశ్ 2) ఉత్తరప్రదేశ్ 3) మహారాష్ట్ర

**శనగలు:** మొదటి మూడు స్థానాలు- 1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) రాజస్థాన్

**పై అన్ని రకాల ఆహారధాన్యాల ఉత్పత్తిలో మొదటి రాష్ట్రాలు (2023-24 సర్వే ప్రకారం)**

1) ఉత్తరప్రదేశ్- 59.29 మి.ట. ఉత్పత్తి - వాటా శాతం 18.03
2) మధ్యప్రదేశ్- 39.84 మి.ట. ఉత్పత్తి - వాటా శాతం 12.12
3) పంజాబ్- 32.59 మి.ట. ఉత్పత్తి - వాటా శాతం 9.91

- 2023-24 ఆర్థిక సర్వే ప్రకారం ఒక హెక్టారుకు 2525 కేజీలు (అన్ని రకాల ఆహారధాన్యాల ఉత్పత్తి).

జీ గిరిధర్
సివిల్స్ ఫ్యాకల్టీ
బీసీ స్టడీ సర్కిల్, హైదరాబాద్
9966330068

